**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 27.05.2017.**

## పోలీసు కమీషనర్ గారికి అభినందనలు తెలిపిన పోలీస్ ఆఫీసర్స్ అసోషియోషన్

ది.25.05.2017న ఢిల్లీలో ఫిక్కి స్మార్ట్ పోలీసింగ్ – 2017 అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పోలీసు వ్యవస్థలోని వివిధ విబాగాలలో అనుసరిస్తున్న సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అధ్యాయనం చేసి ఫిక్కిను, ఈ సంవత్సరం దేశమంతటా కలిపి 146 ఆచరణలకు సంబందించిన దరఖాస్తులు అందాయి వీటిలో అత్యంత ఆధరణపోందిన 47 ఆచరణలను ఎంపిక చేయడం జరిగింది. ఇందులో రెండు ఆచరణలు విజయవాడ పోలీసులవే కావడం విశేషం.

విజయవాడ పోలీసులకు వచ్చిన ఈ రెండు అవార్డులను ది.25.05.2017 గురువారం నాడు నగర పోలీస్ కమీషనర్ వారి తరుపున డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ గారు ఫిక్కి చైర్మన్ వైకే మోది, కేంద్రహోంశాఖ మాజీ కార్యదర్శి జి.కే.పిళ్ళై వారి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నందున.

ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారిని, డిప్యూటీ పోలీస్ కమీషనర్ శ్రీ జి.వి.జి అశోక్ కుమార్ గారిని రాష్ట్ర పోలీస్ సంఘ ప్రెసిడెంట్ జె.శ్రీనివాస్, విజయవాడ నగర పోలీస్ ఆఫీసర్స్ అసోషియేషన్ ప్రెసిడెంట్ శ్రీ సోమయ్య మరియు సభ్యులు కలిసి అభినందనలను తెలిపారు.